

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





శుక్రవారం, జూన్ 5, 2026 | పేజీలు :6


# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

**-విధులలో నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు**

**-ముఖ్య మంత్రి పర్యటన ఇంచార్జ్ ఎస్పీ సునీతా రెడ్డి**



**నాగర్ కర్నూల్ : జూన్ 4 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వనపర్తి ఎస్పీ సునీతా రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.సీఎం పర్యటనకు 350 మందికి పైగా పోలీసులతో పటిష్ట బందోబస్తువిధులలో అప్రమత్తత,క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని,సెల్‌ఫోన్లు చూస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తప్పవని ముఖ్యమంత్రి కార్యక్రమానికి అప్రమత్త భద్రతా నిర్వహణ,ట్రాఫిక్ పార్కింగ్,రోప్,బీడీ టీంలతో పూర్తి సమన్వయంతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని, బందోబస్తులో పాల్గొనే అధికారులు,సిబ్బందిఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.కుమ్మెర పంప్ హౌస్ పరిశీలనకు ముఖ్య మంత్రి వస్తున్న సందర్భంగా ఎక్కడ ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరిగినా,విధులలో ఉన్న సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినా చర్యలు తప్పవని,మొత్తం బందోబస్తును 03 సెక్టార్లుగా విభజించడం జరిగిందని ఇందులో 1 ఎస్పీ,1 అడిషనల్ ఎస్పీ డిఎస్పీలు-03,సిఐలు 07,ఎస్సైలు 23,57 మంది హెడ్ కానిస్టేబుల్స్,353 కానిస్టేబుల్స్/ మహిళ హోంగార్డ్స్,253 స్పెషల్ పార్టీస్/రోప్ పార్టీస్/బీడీ టీమ్స్/డాగ్ స్క్వాడ్/ సెక్యూరిటీ వింగ్,మఫ్టీ పార్టీ పోలీసు మొత్తం 350 మంది పోలీసులతో పటిష్టబందోబస్తు ఏర్పాట్లు చేశామని,ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ

# కొల్లాపూర్ గడ్డకు వచ్చిన ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన మంత్రి జూపల్లి



కొల్లాపూర్ జోను 4 ప్రజాజ్యోతి
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపురం నియోజకవర్గం సోమశిల గ్రామలో ఎలిఫ్యాడ్ దగ్గర స్వాగతం పలికిన మంత్రి జూపల్లి, పాలమూరు జిల్లా ప్రాజెక్టులకు పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని శాలువతో పుష్పం గుచ్చి ఇచ్చి కొల్లాపూర్ గడ్డపై స్వాగతం పలికిన మంత్రి జూపల్లి కృష్ణారావు.పాలమూరు జిల్లా ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఉమ్మడి పాలమూరు జిల్లాల పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కొల్లాపూర్ గడ్డకు కొల్లాపూర్ నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా పుష్పగుచ్చం తో శాలువతో స్వాగతం పలికిన మంత్రి జూపల్లి కృష్ణా రావు వారి తనయుడు జూపల్లి అరుణ్ బాబు ఉన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టు వెలుగు వెనక చీకట్లు..!

**-రాష్ట్రానికి వెలుగునిచ్చి బతుకుల్లో చీకట్లు నింపుకున్న నిర్వాసితులు**

**-ఉమ్మడి రాష్ట్రంలో లక్ష ఎకరాలు, లక్షన్నర ప్రజల బతుకులు చీకట్లు**

**-నీళ్లు, నిధులు, నియామకాలకు దూరమౌతూ స్వరాష్ట్రంలో పాలమూరులో మోడుబారిన బతుకులు.!**

**-98 జీఓ అమలు చేసి న్యాయం చేయాలని బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి.కురుమయ్య,డిమాండ్**



# సీజ్ చేసినా... యదేచ్ఛగా నిర్మాణం!

**-మున్సిపల్ కమిషనర్ ఆదేశాలకు బహిరంగ ధిక్కారం – సీల్ తొలగించి అక్రమ పనులు కొనసాగింపు.!**

**మహబూబ్‌నగర్, జూన్ 4 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సీజ్ చేసిన భవనంలోనే తిరిగి నిర్మాణ పనులు కొనసాగించడం నగరంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ కమిషనర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, సీజ్ తొలగించి అక్రమ నిర్మాణ పనులను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్రైమ్ నం. 362 ఆఫ్ 2025 కింద సీజ్ చేసిన భవనానికి సంబంధించిన హెచ్చరిక బోర్డును పట్టించుకోకుండా, కొందరు వ్యక్తులు చట్టాన్ని తమ



# శ్రీశైలం ప్రాజెక్టు వెలుగు వెనక చీకట్లు..!

**చిన్నంబావి , జూన్ 4 (ప్రజాజ్యోతి)**

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములు, ఇళ్లు, జీవనాధారాలను త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జీవో 98 తీసుకొచ్చారు. జీవోను వెంటనే అమలు చేయాలని దీస్రా కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా నిర్వాసితులు న్యాయం కోసం ఎదురు చూస్తున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 98 జీఓ అమలులో జరుగుతున్న జాప్యం వల్ల వేలాది నిర్వాసిత కుటుంబాలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నాయని పేర్కొన్నారు. నిర్వాసితులకు 98 జీఓ కింద లభించాల్సిన హక్కులు దానం కాదని, అవి వారి రాజ్యాంగబద్ధమైన హక్కులని స్పష్టం చేశారు. గత సంవత్సరం జటపోల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమిపూజ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు సభలో శ్రీశైలం నిర్వాసితుల డిమాండ్లు న్యాయమైనవేనని, వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తప్ప అమలు చేయలేదని గుర్తు చేశారు. అదే సభలో మంత్రి దామోదర రాజనర్సింహ, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి ప్రత్యేక చొరవ తీసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించిన విషయాన్ని ప్రస్తావించారు. అలాగే మంత్రి జూపల్లి కృష్ణారావు 6సార్లు కొల్లాపూర్ ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా ఉన్నప్పటికిని నిర్వాసితుల సమస్యలపై సానుకూలంగా మాట్లాడినప్పటికీ, హామీలు ఆచరణలో కనిపించడం లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, ముఖ్యమంత్రులు మారుతున్నారు, కానీ రాష్ట్రానికి వెలుగులు నింపిన శ్రీశైలం నిర్వాసితుల జీవితాలలో మాత్రం చీకట్లో మిగిలాయి... వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు."రాష్ట్ర అభివృద్ధి కోసం అన్నీ కోల్పోయిన నిర్వాసితులకు 40 ఏళ్లుగా న్యాయం జరగకపోవడం బాధాకరం. ఈ గోడు పాలకులకు వినిపించడం లేదా..? నిర్వాసిత కోల్పోయిన ఇళ్లు.. బంగారంలాంటి భూములు, హక్కులు మాకు కావాలి. 98 జీవో అమలు చేసి ఉద్యోగాలు, భూ హక్కులు కల్పించకపోతే గత పాలకులకు పట్టిన గతే ప్రస్తుత పాలకులకు కూడా వచ్చే ఎన్నికల్లో తప్పదు" అని దీస్రా కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు కురుమయ్య హెచ్చరించారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శ్రీశైలం నిర్వాసితుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఉద్యోగ భద్రత, నష్టపరిహారం, అవకాశాలు, పునరావాసం, భూ హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ ప్రయోజనాల కోసం నిర్వాసితుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని, వారి హక్కులను కాలరాస్తే ప్రజలు వచ్చే ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. 40 ఏళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న శ్రీశైలం 98 జీఓ ,నిర్వాసితుల వారి కన్నీళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మంత్రి జూపల్లి కృష్ణారావు గారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జ్ విష్ణు, ప్రధాన కార్యదర్శి అంజి, కోశాధికారి ప్రశాంత్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి పర్యటనకు**

## కట్టుదిట్టమైన భద్రత



కార్యక్రమమని,భద్రతా నిర్వహణలో ఎలాంటి అలసత్వం,నిర్లక్ష్యం సహించబోమని ప్రతీ పోలీస్ అధికారి,సిబ్బంది అప్రమత్తతతో బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. డ్యూటలో సెల్‌ఫోన్లు చూస్తూ, ఇతర వ్యక్తిగత పనుల్లో నిమగ్నమై విధులను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన పాయింట్లో అప్రమత్తంగా ఉండి, పరిసర ప్రాంతాలను నిశితంగా పరిశీలిస్తూ అనుమానాస్పద వ్యక్తులను,వస్తువులను లేదా పరిస్థితులను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. విధుల్లో ఉన్న సమయంలో క్రమశిక్షణ,సమయపాలన,అప్రమత్తత అత్యంత కీలకమని ప్రజాప్రతినిధులు,అధికారులు,ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూనే భద్రతలో రాజీపడకూడదని అధికారులు,సిబ్బంది తమ బాధ్యతను గుర్తించి సమన్వయంతో పనిచేస్తేనే కార్యక్రమం విజయవంతమవుతుందని,డ్యూటీ సమయంలో నిర్లక్ష్యం,క్రమశిణాలోపం,బాధ్యతారాహిత్య ప్రవర్తన,ఆదేశాలను ఉల్లంఘించినట్లు గుర్తించిన అధికారులపై,సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా,విజయవంతంగా జరిగేవిధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలనిఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ అదనపు ఎస్పీవెంకటేశ్వర్లు,కల్వకుర్తి డిఎస్పీ, వెంకటరెడ్డి,నాగర్కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి,కొత్తకోటసీఐ. రాంబాబు,వనపర్తి సిఐ రత్నం,నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## చారకొండలో ఘోర రోడ్డు ప్రమాదం

**డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగంతో బీభత్సం సృష్టించిన లారీ**

**ముందు అశోక్ లేలాండ్ ఆటో ను తర్వాత కారును ఢీకొన్న వైనం**

**తృటిలో తప్పిన పెను ప్రమాదం**

**క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు**

చారకొండ జూన్ 4

చారకొండ మండల కేంద్రంలో గురువారం జడ్చర్ల టు కోదాడ ఎన్ హెచ్ 167 హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఇంచార్జ్ ఎస్ఐ మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల వద్ద గుంటూరుకు చెందిన లారీ డ్రైవర్ పీరు సాహెబ్ ఋూ39 ఖ్ఖ 3489 వాహనం స్పీడ్ బేకర్ వద్ద అతివేగంతో వచ్చిన లారీ ముందుగా అశోక్ లేలాండ్ ఆటోను ఢీకొని తర్వాత కారును ఢీకొని. అతివేగంతో లారీ బోల్తా పడింది. ప్రమాద స్థలంలో ఉన్న దుకాణం లో ఫర్నిచర్ ధ్వంసం అయింది. కారు డ్రైవర్ అప్రమత్తమై కారులో నుండి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. ఆటోలో ఉన్న జమ్ముల బుజ్జమ్మ అనే మహిళకు ఎడమచేయి విరిగి తలకు గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ సిరిగిరి సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలకు వేసవి సెలవులు కావడం ప్రమాదానికి ముందే ప్రయాణికులు దేవరకొండ బస్సులో వెళ్లడం వల్ల పెను ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. గత వారం రోజుల కింద ప్రమాదం జరిగి ఒక వ్యక్తి మరణించడం కూడా జరిగింది.

ప్రమాదాలకు నిలయంగా చారకొండ మండల కేంద్రం

చారకొండ మండల కేంద్రంలో ప్రమాదాలకు నిలయంగా మారింది ఇటీవల తరచుగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. మండల కేంద్రంలో బైపాస్ రోడ్డులో ప్రమాద సూచికలు, స్పీడ్ నియంత్రణ బోర్డులు లేకపోవడం తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. బోర్డులు ఏర్పాటు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై బార్కెట్లను ఏర్పాటు చేసి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద బైపాస్ రోడ్డు ప్రారంభంలో బారికేడ్లు ఏర్పాటుచేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




# సీజ్ చేసినా... యదేచ్ఛగా నిర్మాణం!



చేతుల్లోకి తీసుకుని నిర్మాణ పనులను కొనసాగిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారికంగా సీజ్ చేసిన భవనంపై మళ్లీ పనులు జరగడం వెనుక భారీ స్థాయి ప్రభావం, అధికారుల నిర్లక్ష్యం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా, మున్సిపల్ కార్పొరేషన్ ఏసీపీ ఒక మహిళను బెదిరింపులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాన్ని మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు తీవ్రంగా పరిగణించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా చలువగాలి రాఘవేంద్ర రాజు మాట్లాడుతూ...

"గౌరవ కమిషనర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ సీజ్ తొలగించి నిర్మాణ పనులు కొనసాగించడం అత్యంత దుర్మార్గమైన చర్య. ఇది కేవలం చట్టానికే కాదు, మున్సిపల్ వ్యవస్థ గౌరవానికీ సవాల్. దీనిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పే అధికారులు... ఇప్పుడు ఈ ఘటనపై ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' గ్రామసభలు

ఊర్కొండ: జూన్ 3

ఊర్కొండ మండలంలోని జకినాలపల్లి,ఇప్పపహాడ్, నర్సంపల్లి, గుణగుంట్లపల్లి గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' గ్రామసభలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆయా గ్రామాల సమగ్ర అభివృద్ధి, స్థానిక సమస్యల గుర్తింపు వాటి శాశ్వత పరిష్కార మార్గాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో మాట్లాడుతూ మొదటి దశలో పారిశుద్ధ్య పనుల నిర్వహణలో ఆయా గ్రామాలు సాధించిన పురోగతిని అభినందించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లోని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయ గ్రామాల సర్పంచులు, ఎంపీఓ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో నారాయణపేట జిల్లాలో భారీ చేరికలు





**నారాయణపేట ప్రతినిధి జూన్ 04 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మండలం సింగారం అప్పిరెడ్డి పల్లి బోయింపల్లి తండా గ్రామాలకు చెందిన యువకులు గుడిసె నరసింహ ఆధ్వర్యం లో జనసేనపార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేనపార్టీ లో స్వచ్ఛందంగా చేరడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేనపార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ హాజరు అయి యువకులకు జనసేనపార్టీ కండువా కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ లో యువత మొత్తం జనసేనపార్టీ వైపు చూస్తోంది మొన్న జరిగిన హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్ గారి ప్రెస్ మీట్ చూసాక తెలంగాణ లో పార్టీ పోటీ చేస్తుంది అని ఆయన ఆదేశాలు ఇచ్చాక తెలంగాణ యువత జనసేనపార్టీ కి ఆకర్షితులు అయితున్నారు ఒక నిజాయితీ గల నాయకుడి అడుగు జాడల్లో ఆయన అభిమానులు వివిధ పార్టీ లలో ఉన్న కూడా జనసేన పార్టీ వైపు చూస్తున్నారు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఈ రోజు పార్టీ కండువా కప్పుకొని పార్టీ లో చేరినవారు మీకందరికీ పార్టీ అండగా ఉంటుంది అని సామాన్య యువతను రాజకీయ నాయకులుగా తయారు చేయాలని ఆయన పదే పదే చెబుతుంటారు కావున ప్రతి ఒక్కరు పార్టీ లో కి రావాలని డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు ఈ చేరికల కార్యక్రమం లో నారాయణపేట జనసేన నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి బలరాం డిజి అశోక్ కుమార్ వెంకటేష్ కృష్ణ రాజేష్ మక్తల్ నియోజకవర్గ నాయకులు రామన్ గౌడ్ మరియు సింగారం నుండి మారుతీ గౌడ్ మల్లేష్ గౌడ్ నవీన్ గౌడ్ మోనేష్ శీను రమేష్ అప్పిరెడ్డి పల్లి నుండి రాఘవేంద్ర చారి అశోక్ బోయిన్ పల్లి తాండ నుండి వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

**నారాయణపేట ప్రతినిధి జూన్ 04 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో రేష్మాబేగం మహమ్మద్ జాఫర్ తాజ్ యొక్క నిర్మాణం పూర్తిచేసుకున్న ఇందిరమ్మ ఇంటిని గురువారం పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి,వార్డు కౌన్సిలర్ యల్.అరుణ మనోహర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శంకర్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శివారెడ్డి మరియు కౌన్సిలర్ అరుణ మనోహర్ గౌడ్, లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి,మరియు కుంభం.శివకుమార్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో 14వ వార్డుకు మొత్తం 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అందులో ఇప్పటికే 16 ఇండ్ల నిర్మాణం పూర్తై లబ్ధిదారులకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. మిగిలిన ఇండ్లు కూడా వేగంగా నిర్మాణం జరుగుతున్నాయని చెప్పారు.ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి నారాయణపేట పట్టణ అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు



చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మనోహర్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం,కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహిముద్ ఖురేషి, సీనియర్ నాయకులు భీంచందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రమేష్,పళ్ళ అనిల్,యూసుఫ్ తాజ్,వెంకటేష్ గౌడ్, ఎరుకలి వెంకటయ్య, జబ్బార్,స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ మేస్త్రీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**సెంట్రింగ్ మేస్త్రీల సమ్మెకు టియుసిఐ సంపూర్ణ మద్దతు**

**టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్**

**నారాయణపేట ప్రతినిధి జూన్ 04 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా కేంద్రంలో సెంట్రింగ్ మేస్త్రీలు చేస్తున్న వారి న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి నరసింహ మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న సెంట్రింగ్ మేస్త్రీల కూలి రేట్లు పెంచాలని వారికి పని భద్రత కల్పించాలని రోజురోజుకు పెరుగుతున్న ధరలు కూలి గిట్టక భారంగా మారింది. భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం కార్మికులకు అన్ని బెనిఫిట్స్ అందెట్లాగా లేబర్ అధికారులు చూడాలన్నారు. సెంట్రింగ్ మేస్తిల సంఘం ప్రకటించిన కొత్త రేట్లను నిర్మాణ యజమానులు కాంట్రాక్టర్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెంట్రింగ్ మేస్త్రిలు చేస్తున్న పోరాటానికి టి యు సీ ఐ కార్మిక సంఘం అండదండగా ఉంటుందన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు కళ్ళు తిరువాలని నిర్మాణ రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సెంట్రింగ్ మేస్త్రిర్ల పోరాటానికి వెన్న అంటూ ఉంటామని పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు పెంచాలని ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పిన విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ క్లేమ్స్ ని వెంటనే మంజూరు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ మేస్తిల సంఘం అధ్యక్షులు బాలు, ఉపాధ్యక్షులు కే లక్ష్మణ్, గౌరవ ఉపధ్యక్షులు దండు ఉషన్, బండి నరసింహ, కోశాధికారి నరేష్, మల్లప్ప సెంట్రింగ్ మేస్త్రీలు, పాల్గొన్నారు.



# హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**అడ్డాకుల, జూన్ 4 ( ప్రజా జ్యోతి ) :**

అడ్డాకుల మండల కేంద్రంలో ఈ నెల 8వ తేదీన నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ ధర్మ వ్యవస్థాపకులు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని కాటవరం తాండా, తిమ్మాయిపల్లి, రామచంద్రాపురం అనుబంధ గ్రామమైన కందూర్, పోనకల్, రాచాల, వెల్టూర్, బలీద్‌పల్లి, కన్మనూర్, చిన్న మునగాలచేడ్, పెద్ద మునగాలచేడ్ తదితర గ్రామాలలో హిందూ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విస్తృతంగా పంపిణీ చేశారు. హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమానికి మహా సహస్రావధాని, పద్మశ్రీ అవార్డు గ్రహీత గరికపాటి నరసింహారావు, గంగుల లావణ్య వేణుగోపాలరావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు శ్రీ శివ ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# ముఖ్యమంత్రి రాకతో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముందస్తు అరెస్ట్

**నారాయణపేట ప్రతినిధి జూన్ 04 (ప్రజా జ్యోతి)**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణ పేట్ జిల్లా పర్యటన సందర్భంగా తెలంగాణ రక్షణ సేన( టిఆర్ఎస్)పార్టీ జిల్లా అధ్యక్షులు గవి నో ళ్ల శ్రీనివాస్ ని పోలీస్ లు ముందస్తు అరెస్ట్ చేసి న దామరగిద్ద పోలీస్ పోలీస్ లు.. ప్రజా సమస్యలు పరిష్కారం చెయ్యాలి, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చెయ్యాలి, జిల్లా సమస్యలు తీర్చాలి, జిల్లా రావాల్సిన నిధులు జిల్లా లో ఉండాల్సిన పంచాయతీ రాజ్ ఎస్సీ కార్యాలయం వికారాబాద్ లో ఉంది,దేవాదాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయం మహబూబ్ నగర్ లో ఉంది. ఇంకా జిల్లా లో ఞా కార్యాలయం మరియు యితార రోడ్ల. సమస్య లు పరిష్కారం చెయ్యాలి అని అడిగితే పోలీస్ స్టేషన్ లో ముందస్తు అరెస్ట్ చేయడం దారుణం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం తప్పదు ని ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గవి నో ళ్ల శ్రీనివాస్ ప్రభుత్వం నికి హెచ్చరిక చేశారు..

# ఈనెల 10న, ఉచిత కంటి చికిత్స శిబిరం

**-ఆప్తాలాబిక్ విశ్రాంత అధికారి శివారెడ్డి**

నాగర్ కర్నూల్ : జూన్ 04 (ప్రజా జ్యోతి)



జిల్లా ఆందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలోని రామకృష్ణ టాకీస్ రోడ్డులోగల శోభ ఆప్టికల్ లో ఈనెల 10న,(శుక్రవారం )ఉదయం 9:00 గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఆప్తాలమిక్ అధికారి బి.శివారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి ఎనుగొండ మహబూబ్నగర్ కు పంపించి ఉచిత ఆపరేషన్లు నిర్వహించనునట్లు ఆయన తెలిపారు.రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచిత రక్తపరీక్షలు,సాధారణ పరీక్షలు,రోజు నిర్వహిస్తారని శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు,ఓటర్ కార్డ్,రేషన్ కార్డ్ జిరాక్స్ లను తెచ్చుకోవాలని,వివరాల కు 9440454284,8106333324 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ జిల్లా చైర్మన్ గా డాక్టర్.గీత విశ్వనాథ్

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా డాక్టర్.వై.మల్లికార్జున్ నియామకం.**
**-నియామక పత్రాలు అందజేసిన మాజీ డీసీసీ అధ్యక్షులు,నియోజకవర్గ ఇంచార్జి.కుంభం శివకుమార్ రెడ్డి.**



**నారాయణపేట ప్రతినిధి జూన్ 04 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ( టి పి సి సి) డాక్టర్స్ సెల్ విభాగం నారాయణపేట జిల్లా అధ్యక్షురాలుగా డాక్టర్ గీతావిశ్వనాథ్,జిల్లా ఉపాధ్యక్షులుగా డాక్టర్. సచిన్ మంగిల్గి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్.ఎండీ.తౌఫీక్ లతో పాటు రాష్ట్ర డాక్టర్స్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం అయిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్.వై.మల్లికార్జున్ గారికి మంగళవారం నారాయణపేట సివిఆర్ భవన్ లో మాజీ డీసీసీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి అనుబంధ విభాగంగా పనిచేస్తున్న డాక్టర్స్ సెల్ ప్రజారోగ్య పరిరక్షణ,వైద్య సేవల విస్తరణ,ఆరోగ్య అవగాహన కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషించాలన్నారు.
వైద్య వృత్తిలో సేవాభావంతో ముందుకు సాగుతున్న వైద్యులు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా సమాజ సేవలో భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు,ప్రజలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించేందుకు,పేద మరియు బలహీన వర్గాలకు వైద్య సహాయాన్ని అందించేందుకు డాక్టర్స్ సెల్ మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.పార్టీ బలోపేతంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు నూతనంగా నియమితులైన నాయకులు తమ సేవలను అందించాలని ఆకాంక్షించారు.
నూతన బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గీతావిశ్వనాథ్ మరియు డాక్టర్ మల్లికార్జున్ లు మాట్లాడుతూ,పార్టీ నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం,మున్సిపల్ కౌన్సిలర్ రాజేష్ ఘూట్,ధన్వాడ మండల అధ్యక్షులు నరహరి,సర్ఫరాజ్ హుస్సేన్ అన్సారీ,నాయకులు,డాక్టర్స్ సెల్ ప్రతినిధులుపాల్గొన్నారు.

## గిరిజన తండా యువకుడికి కంప్యూటర్ సైన్స్‌లో డాక్టరేట్

**- రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేక ఆహ్వానం పొందిన రవి నాయక్**



**వనపర్తి, జూన్ 4 (ప్రజాజ్యోతి):**
గోపాలపేట మండలంలోని బుద్దారం లక్ష్మీ తండాకు చెందిన డాక్టర్ ముడావత్ రవి నాయక్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా సాధించి గ్రామానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించిన ఆయన కృషి, పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి ఈ ఘనతను అందుకున్నారు. ముడావత్ తార్య, రాములమ్మ దంపతుల పెద్ద కుమారుడైన రవి నాయక్ బుద్దారం గ్రామంలోని ఆర్. దామోదర్ రెడ్డి మెమోరియల్ పాఠశాలలో ఏడో తరగతి వరకు విద్యాభ్యాసం చేశారు. అనంతరం నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలలో పదో తరగతి వరకు చదివారు. హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, మొయినాబాద్‌లోని విద్యాజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్‌లో ఎంటెక్ పూర్తి చేసిన ఆయన, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చి కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రవేశం పొందారు. "డాటా డ్రివన్ అప్రోచ్చస్ యూసింగ్ ఎక్సప్లయినబుల్ ఏఐస్ ఫర్ ఇండస్ట్రియల్ అప్లికేషన్స్" అనే అంశంపై పరిశోధన నిర్వహించి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఆయన పరిశోధన పత్రాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. థాయ్‌లాండ్ సహా పలు దేశాల్లో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఐఐటీ బాంబే, ఐఐటీ జోధ్‌పూర్, ఐఐటీ హైదరాబాద్, ఐఐఐటీ హైదరాబాద్, ఐఎస్‌బీ హైదరాబాద్ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తన విజయానికి సహకరించిన కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు, మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేక సమావేశానికి హాజరుజనజాతీయ గరిమా ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి డాక్టర్ రవి నాయక్ ఆహ్వానం అందుకున్నారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల నుంచి పీహెచ్‌డీ పూర్తి చేసిన సుమారు 200 మంది గిరిజన పరిశోధకులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో రవి నాయక్ పాల్గొనడం స్థానికులకు ఆనందాన్ని కలిగించిందని వారు తెలిపారు.లక్ష్మీ తండాలో జన్మించిన యువకుడు కంప్యూటర్ సైన్స్‌లో డాక్టరేట్ సాధించి రాష్ట్రపతి భవన్ ఆహ్వానం పొందడం గర్వకారణమని గ్రామస్థులు, తండావాసులు పేర్కొన్నారు. గిరిజన యువతకు రవి నాయక్ ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు.

# అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలు,కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

**:పీడీఎస్‌యూ,యూఎస్ఎఫ్ఐ,పీవైఎల్**



**గద్వాల జూన్ 04(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు,కోచింగ్ సెంటర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎస్‌యూ,యూఎస్ఎఫ్ఐ,పీవైఎల్ నాయకులు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ దానమ్మకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,జిల్లాలో అనేక ప్రైవేట్ పాఠశాలలు,కోచింగ్ సెంటర్లు సంబంధిత శాఖల నుంచి గుర్తింపు,అనుమతులు పొందకుండా నిర్వహించబడుతున్నాయని ఆరోపించారు.విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుస్తున్న ఇటువంటి విద్యాసంస్థల కారణంగా విద్యార్థులు,తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,అనుమతులు లేని పాఠశాలలు,కోచింగ్ సెంటర్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా,జిల్లా వ్యాప్తంగా గుర్తింపు పొందిన,గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలు,కోచింగ్ సెంటర్ల జాబితాను ప్రజలకు వెల్లడించాలని కోరారు.అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హాలింపాషా,జిల్లా కార్యదర్శి వెంకటేష్, యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామనపల్లి రంగస్వామి,పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు బిరెల్లి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యను వ్యాపారంగా మార్చొద్దు విద్యాశాఖకు విద్యార్థి సంఘాల వినతి

**-అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలు, కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి**

**గద్వాల (ప్రజాజ్యోతి)జూన్ 04:**
గద్వాల జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు,కోచింగ్ సెంటర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎ స్‌యూ,యూ ఎస్ఎఫ్ఐ,పీవ్వైఎల్ నాయకులు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ దానమ్మకు గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాటా ్లడుతూ..జిల్లాలో అనేక ప్రైవేట్ పాఠ శాలలు,కోచింగ్ సెంటర్లు సంబంధిత శాఖల అనుమతులు, గుర్తింపులు లేకుండానే కొనసాగుతున్నాయని ఆరోపిం చారు.వి ద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుస్తున్న విద్యాసంస్థల కారణంగా విద్యా ర్థులు,తలి ్లదండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని పాఠశాలలు,కోచింగ్ సెంటర్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే జిల్లాలో గుర్తింపుపొందిన,గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలు మరియు కోచింగ్ సెంటర్ల పూర్తి జాబితాను ప్రజలకు వెల్లడించాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న అనుమతులు లేని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకొని విద్యా వ్యవస్థనుపరిరక్షించాలని విజ్ఞప్తిచేశారు.వినతిపత్రం సమర్పించిన వారిలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హాలింపాషా,జిల్లా కార్యదర్శి వెంకటేష్, యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామనపల్లి రంగస్వామి, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు బిరెల్లి దానయ్య తదితరులు పాల్గొన్నారు.



# చాపురం గ్రామసభలో ప్రభుత్వ పథకాలపై అవగాహన



**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) జూన్ 04:**
గురువారం జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం,చగాపురం గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు,మండల స్పెషల్ ఆఫీసర్ సునంద హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామసభను ఉద్దేశించి మాట్లాడిన అధికారులు, ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ,ఫార్మర్ రిజిస్ట్రేషన్,ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులు, ఘన వ్యర్థాల నిర్వహణ ఎస్ డబ్ల్యూ ఎం అలాగే సుప్రీంకోర్టు మార్గదర్శకాల గురించి రైతులకు గ్రామ ప్రజలకు వివరించారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి నిర్వహణను పరిశీలించారు.గ్రామ ప్రజలకు కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ సావిత్రమ్మ, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,ఎంపీవో, ఆర్ఐ,పంచాయతీ కార్యదర్శి,ఏఈఓ, ఏఎన్ఎం,జీపీఓ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు పాల్గొని గ్రామసభను విజయవంతం చేశారు.



## గడ్డ బస్వాపూర్ గ్రామంలో గ్రామసభ

-ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి: ఏపీఓ,ధనుంజయరాజు

చిన్నంబావి, జూన్ 4 (ప్రజా జ్యోతి)

గడ్డ బస్వాపూర్ గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత, నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్లకల్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఏపీఓ ధనుంజయరాజు, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్ ప్రత్యేక అధికారిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏపీఓ ధనుంజయరాజు మాట్లాడుతూ గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. భూగర్భ జలాల పరిరక్షణ కోసం ప్రతి ఇంటి వద్ద ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జులైలో చేపట్టనున్న మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పాత మిద్దెలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రత, పచ్చదనం, నీటి



సంరక్షణతోనే ఆరోగ్యవంతమైన గ్రామ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.గ్రామసభలో ఓటర్ల జాబితా సవరణ, ఘన వ్యర్థాల నిర్వహణ--2026 నిబంధనలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. గ్రామస్తులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగపూర్ బీసన్న, వార్డు సభ్యుడు రాముడు, మాజీ సర్పంచ్ రాణమ్మ, ఉపాధ్యాయుడు వెంకటేష్, అంగన్‌వాడీ టీచర్ వేనమ్మ, ఆయా పుష్ప, సీనియర్ మేటి శ్యామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లకు రెవెన్యూ డివిజన్ హోదా ఇవ్వాలి

-సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేయనున్న సాధన సమితి

జడ్చర్ల, జూన్ 4 (ప్రజా జ్యోతి):

జడ్చర్ల నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్సీ) ఆవరణలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి సాధన సమితి కో-ఆర్డినేటర్లు డాక్టర్ వద్యావత్ రమేష్ నాయక్, బూర్గుపల్లి కృష్ణ యాదవ్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జడ్చర్ల ప్రాంతం వ్యాపార, పారిశ్రామిక, రవాణా మరియు పరిపాలనా పరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ ఇప్పటికీ రెవెన్యూ డివిజన్ హోదా లేకపోవడం బాధాకరమన్నారు. రెవెన్యూ సంబంధిత సేవల కోసం ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో సమయం, ధనం వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 5న జడ్చర్లకు రానున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సాధన సమితి తరఫున వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారం అందించాలని కోరారు.

జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తే పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు ప్రభుత్వ సేవలు వేగవంతంగా అందుబాటులోకి



వస్తాయని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆకాంక్షను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ డివిజన్ హోదా కల్పించడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఊపు లభించడంతో పాటు ప్రజలకు మెరుగైన పరిపాలన అందుబాటులోకి వస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఫకీర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఫకీర్ జహంగీర్ పాషా, బీజేపీ జిల్లా నాయకులు రమేష్, బీసీ జాగృతి సేన మండల అధ్యక్షుడు గొడుగు నర్సిములు, ధర్మసమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు రంగయ్య మహారాజ్, పెద్దాదిరాల నరసింహులు కురుమ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్ సందర్శనలో సీఎం రేవంత్‌కు కాంగ్రెస్ నేతల ఆత్మీయ స్వాగతం

-నీళ్లు-నిధులు-నియామకాల దిశగా తెలంగాణ సీఎం పర్యటనలో నేతల వ్యాఖ్యలు

గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 04:

-గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ సందర్శనలో సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం.గద్వాల జిల్లా ధరూర్ మండలం గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ సందర్శనకు గురువారం రోజు విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ఏఐసీసీ కార్యదర్శి,ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఇన్‌చార్జ్,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డా.సంపత్ కుమార్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాగునీటి ప్రాజెక్టులు, ప్రజా సంక్షేమ పథకాల అమలుపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి,కౌన్సిలర్లు ఎస్. మద్దిలేటి,సులోచనమ్మ, యువ కాంగ్రెస్ నాయకుడు కురువ వీరేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..తెలంగాణలోనీళ్లు,నిధులు,నియామకాల లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని,రైతులు, యువత,మహిళల



సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ వంటి సాగునీటి వనరుల అభివృద్ధితో వ్యవసాయ రంగానికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,సర్పంచులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేశారు.

## విద్యార్థుల భద్రతకు పాఠశాల బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల శిక్షణ అత్యంత కీలకం

-డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డాక్టర్ ఎన్. వాణి

మహబూబ్ నగర్ జూన్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో )

విద్యార్థుల సురక్షిత రవాణా ప్రతి పాఠశాల యాజమాన్యం, వాహన యజమాని మరియు డ్రైవర్ యొక్క సామాజిక బాధ్యత అని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డాక్టర్ ఎన్. వాణి ఒక ప్రకటనలో తెలిపారు."పిల్లల భద్రతే ప్రథమ ప్రాధాన్యం -- సురక్షిత పాఠశాల రవాణా అందరి బాధ్యత." అని పాఠశాల బస్సుల ఫిట్‌నెస్, భద్రతా ప్రమాణాల అమలు మరియు డ్రైవర్లకు తగిన శిక్షణ కల్పించడం ద్వారా మాత్రమే విద్యార్థుల ప్రాణ భద్రతను సమర్థవంతంగా కాపాడగలమని పేర్కొన్నారు.మోటారు వాహనాల చట్టం--1988లోని సెక్షన్ 56 ప్రకారం ప్రతి రవాణా వాహనం చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌ను కలిగి ఉండటం తప్పనిసరి అని తెలిపారు. ఫిట్‌నెస్ లేని వాహనాలను రహదారులపై నడపడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. అలాగే కేంద్ర మోటారు వాహనాల నియమాలు--1989 మరియు పాఠశాల బస్సుల భద్రతకు సంబంధించిన నిబంధనల ప్రకారం పాఠశాల బస్సులు నిర్దేశిత భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పాఠశాల బస్సులలో అత్యవసర ద్వారం, అగ్నిమాపక పరికరం, ప్రథమ చికిత్స పెట్టె, స్పీడ్ గవర్నర్, జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ, సీసీ కెమెరాలు (ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు), తగిన సీటింగ్ సదుపాయం మరియు స్పష్టమైన గుర్తింపు బోర్డులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. వాహనాల బ్రేకులు, టైర్లు, స్టీరింగ్ వ్యవస్థతో పాటు ఇతర యాంత్రిక భాగాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పాఠశాల బస్సులను నడిపే డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు తగిన అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. రహదారి భద్రత, రక్షణాత్మక డ్రైవింగ్ (డిఫెన్సివ్ డ్రైవింగ్), అత్యవసర పరిస్థితుల నిర్వహణ, విద్యార్థులతో సౌమ్యంగా వ్యవహరించడం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు వంటి అంశాలపై డ్రైవర్లకు నిరంతర శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల యాజమాన్యాలు తమ వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, పర్మిట్లు, బీమా పత్రాలు, డ్రైవర్ల లైసెన్సులు మరియు ఇతర చట్టబద్ధమైన పత్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల రవాణాలో భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబడదని హెచ్చరించారు.

రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలను ఉల్లంఘించే వాహన యజమానులు మరియు నిర్వాహకులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ

నారాయణపేట ప్రతినిధి జూన్ 4 ప్రజా జ్యోతి

నారాయణపేట జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ ఆధ్వర్యంలో ద్వారకా స్కూల్లో రెండు రోజుల పాటు జరిగే పండిత్ దిన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ జిల్లా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చ ప్రెసిడెంట్ క్రాంతి కిరణ్, బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ, రాష్ట్ర సీనియర్ నాయకుడు డా ప్రకాష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రోద్దుటూరి కిషోర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు మురళీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి రాష్ట్ర సీనియర్ నాయకులు కొండయ్య, పూనమ్ చంద్ లాహోటి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు రఘురామయ్య, ప్రతాప్ రెడ్డి, బస్వరాజు కార్యక్రమ ప్రముఖ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి , లక్ష్మి గౌడ్, మున్సిపల్ చైర్పెన్ కొండ శ్వేతా యాదవ్ వైస్ చైర్పెన్ మంజులా జి ఆర్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్, బీజేపీ జిల్లా మండల పట్టణ పదది కారులు నాయకుల, సర్పంచులు, ఉపసర్పంచ్లు కౌన్సిలర్లు ముఖ్య సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

సర్పంచ్ పాతర్ల రేణమ్మ తిరుపతయ్య

కల్వకుర్తి, జూన్ 4 (ప్రజా జ్యోతి) : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని తిమ్మనపల్లి సర్పంచ్ పాతర్ల రేణమ్మ తిరుపతయ్య అన్నారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ఊర్కోండ మండలం తిమ్మన్నపల్లి సర్పంచ్ లబ్ధిదారుని కుటుంబానికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయనిధి ఆపత్కాలంలో అండగా నిలిచి ఆదుకుంటుందన్నారు. అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు జగదీష్, ఉప సర్పంచ్ జిద్దు కవిత వెంకటయ్య, వార్డు మెంబర్లు పాతర్ల ఇందిరా లక్ష్మణ్, కుమార్,మాజీ వార్డు మెంబర్ రమేష్ నాయకులు సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద దగడ గ్రామంలో గ్రామసభ





## పారిశుద్ధ్య కార్మికులు దేవుళ్లతో సమానం,ఎంపీడీఓ

**చిన్నంబావి, జూన్ 4 (ప్రజా జ్యోతి)**

గ్రామాల పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలకు గౌరవ సూచకంగా ఎంపీడీఓ సుర్ణ ఆదర్శ్ గౌడ్ ప్రజల సమక్షంలో శిరస్సు వంచి నమస్కరించి వారి పాదాలకు సాష్టాంగ పాదాభివందనం చేశారు. చిన్నంబావి మండలంలోని పెద్ద దగడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో ఈ ఘటన చోటుచేసుకుంది.గ్రామ సర్పంచ్ ఉడుతల భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంపీడీవో ప్రత్యేక అధికారిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ, వర్షాకాల సన్నద్ధత, పర్యావరణ పరిరక్షణ, గ్రామ పరిశుభ్రత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.అనంతరం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సభ ముందుకు పిలిపించి వారికి నమస్కరించారు. వారి సేవలను కొనియాడుతూ పాదాభివందనం చేసి గౌరవం తెలిపారు. ఈ దృశ్యం గ్రామసభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ తెల్లవారుజామునే విధుల్లోకి వచ్చి గ్రామ వీధులను శుభ్రపరుస్తూ, చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తూ ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన వారి సేవలు మరువలేనివని కొనియాడారు. సమాజ ఆరోగ్యాన్ని కాపాడే నిజమైన యోధులు పారిశుద్ధ్య కార్మికులేనని పేర్కొన్నారు.వారికి పాదాభివందనం చేసే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పోలీసు సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు,ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో చెత్త కుప్పలా మారిన మూడో వార్డు

**నారాయణపేట ప్రతినిధి జూన్ 4 ప్రజా జ్యోతి**

ప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో అధికారుల నిర్లక్ష్యంతో వాటిలో సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేశాయని వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ ఆరోపించారు.గురువారం నారాయణపేట పట్టణంలోని మూడో వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడవ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు విన్నవించిన వినతి పత్రాలు అందజేసిన సమస్యలు మాత్రం పరిష్కరించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వార్డులో విద్యుత్ శాఖ అధికారులు స్తంభాలను వేశారు కానీ వాటికి వైర్లు బిగించడం మరిచిపోయారని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో స్మశాన వాటికకు విద్యుత్తును ఏర్పాటు చేశారు.గత వారం రోజుల క్రితం గాలి వాన విపరీతంగా రావడంతో స్మశాన వాటికలో విద్యుత్ వైర్లు తెగిపోవడంతో అధికారులకు సమాచారాన్ని అందించిన కూడా వ్యక్తి వైర్లను ఇప్పటివరకు సరి చేయలేదని ఆరోపించారు. మూడో వార్డులో చెత్త వేసుకునేందుకు మున్సిపాలిటీ వాహనాలు రాకపోవడంతో వార్డులో ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తుందని ఆరోపించారు. మిషన్ భగీరథ పైప్లైన్లు వాటిలో వేయాలని ఎన్నోసార్లు అధికారులకు విన్నవించిన వినతి పత్రాలు ఇచ్చిన ఇంతవరకు పైపులను బిగించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలోనైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి వార్డులో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలను



పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మూడో వార్డుకు చెత్త వాహనాలను వచ్చే విధంగా చూడాలని ఆమె కోరారు.వాహనాలు రాకపోవడంతో పాటు ప్రజలు చెత్తను ఇంట్లో నిల్వ ఉంచడంతో రోగాల బారిన పడుతున్నారని దీంతోపాటు వార్డులో తమ ఇంటి చుట్టుపక్కల చెత్తను వేస్తూ దుర్వాసనతో ప్రజల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అధికారులు వెంటనే స్పందించి మూడో వార్డుకు చెత్త వాహనాలను వచ్చే విధంగా చూడాల్సిందిగా కోరారు.ఈ ప్రజా పాలన కార్యక్రమంలో వాటిలోని సమస్యలను ఆమె స్వయంగా అధికారుల తో ఆమె వార్డు లో పర్యటించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామనివార్డుకౌన్సిలర్ కాకర్లనారాయణమ్మకు అధికారులు తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

**-ఎం.పి.డి.ఓ చెన్నమ్మ**

**నాగర్ కర్నూల్ : జూన్ 04 (ప్రజా జ్యోతి)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని పుల్జాల,మల్కాపూర్,గగ్గలపల్లి మరియు వెంకటాపూర్ గ్రామ పంచాయతీలలోఆయా గ్రామల సర్పంచుల అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు.ఈ గ్రామ సభలలో మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొనిగ్రామంలో చెత్త చేదారం పేరుకుపోకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహారించి భూ గర్భ జలాల పరిరక్షణ కోసం ప్రతి ఇంటివద్ద ఉపాధి పథకం ద్వారా ఇంకుడు గుంతలను ఏర్పాటుచేసుకోవాలని,వర్షాకాలం నేపథ్యంలో ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకొని డెంగు,మలేరియా,వంటి వ్యాదుల నివారణకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అదేవిదంగా జులై నెలలో చేపట్టే హరితహారంకార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,ఓటర్ల జాబితా సవరణ ఘన వ్యర్థాల నిర్వహణ 2026 నిబంధనలు గ్రామాభివృద్ధి పై చర్చించారు.



# తెలంగాణ ముఖ్యమంత్రి అధికార హోదా కంటే ఆత్మీయతే మిన్న



**కొల్లాపూర్ జూన్ 4 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపురం నియోజకవర్గం కొల్లాపూర్ మండలం సోమశిలలో సాగునీటి ప్రాజెక్టుల సమీక్షకు వచ్చిన సీఎం శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి , అక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్మనబెట్ల గ్రామ మాజీ సర్పంచ్ మేకల నాగరాజు అన్న గారిని చూడగానే ఏమి నాగరాజు.. బాగున్నావా?ఏం నడిపిస్తున్నావు అంటూ చిరునవ్వుతో ఆత్మీయంగా పేరు పెట్టి పిలిచి, భుజంపై చేయి వేసి నడుస్తూ ఆత్మీయంగా ముచ్చటించారు.

# కృష్ణా నదిలో ఇసుక అక్రమ రవాణా జోరు

**-చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులపై విమర్శలు**



**(ప్రజా జ్యోతి) జూన్ 4/2026/**

కృష్ణ మండల పరిధిలోని ముడుమల్ గ్రామం నుండి మురహారిదొడ్డి గ్రామం వరకు కృష్ణా నది పరివాహక ప్రాంతంలో రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి 9:30 గంటల సమయంలో టిప్పర్ వాహనాల ద్వారా నది నుండి ఇసుకను తరలిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.ఇసుక అక్రమ రవాణా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం వాటిల్లడమే కాకుండా, నది పర్యావరణ సమతుల్యతకు కూడా ముప్పు ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు.అధికారులు అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కృష్ణా నది నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జర్నలిస్ట్ రామస్వామి కూతురి చదువు కోసం ఆర్థిక సహాయం

**నాగర్ కర్నూల్: జూన్ 04 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు రామస్వామి కూతురు హైదరాబాదులో ఏజీబీఎస్సీ చదువుతుంది.ఆర్థిక ఇబ్బందుల వల్ల ఫీజు,మెస్ బిల్లు చెల్లించలేనన్న విషయం తెలపడంతో ఐజేయు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన నేషనల్ కౌన్సిల్ సభ్యులు గోలి సుదర్శన్ రెడ్డి 10 వేలు,మరో జర్నలిస్టు ఐజేయూ సభ్యుడు 5 వేల రూపాయలు మొత్తం 15 వేల రూపాయలు రామస్వామికి అందజేసారు.ఈ కార్యక్రమంలో టి.యు.డబ్ల్యూ జే,ఐజేయు జిల్లా అధ్యక్షుడు విజయ్ మార్,జిల్లా కౌన్సిల్ సభ్యులు రమణ కుమార్,జయప్రసాద్,పాలాది యాదయ్య,సీనియర్ నాయకులు కొండకింది మాధవరెడ్డి, నాగర్ కర్నూల్ తాలూకా ఉపాధ్యక్షులు జంగిటి రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

